# స్థాయీ సంఘ సాధారణ సమావేశపు నోటీసు

విజయవాడ నగరపాలక సంస్థ స్థాయీ సంఘ సాధారణ సమావేశము, ఎజెండాలో పొందుపరచిన అంశములను చర్చించుటకుగాను **ది.23-12-2016 శుక్రవారం సాయంత్రం గం.4.30 ని.లకు** విజయవాడ నగరపాలక సంస్థ సభా హాలు నందు జరుగును. కావున, సభ్యులందరు హాజరు కాగోరుచున్నాను.

నగరపాలక సంస్థ కార్యాలయము, సెక్రటరీ i/c.,
విజయవాడ, తేది: 21-12-2016. విజయవాడ నగరపాలక సంస్థ.

## ఎజెండా

1/421 - ది.03-12-2016న జరిగిన స్థాయీ సంఘ సాధారణ సమావేశపు తీర్మానములను ధృవపరచుట.

2/422 - కనకదుర్గ ఫ్లై ఓవర్ నిర్మాణము ఆర్ & బి (ఎన్.హెచ్.) శాఖ ఇంజనీరింగ్ అధికారుల పర్యవేక్షణలో జరుగుచున్నది. నిర్మాణములో భాగంగా రిటైనింగ్ వాల్ నిర్మాణమునకు అవరోధముగా యున్న భవానీపురం లారీ స్టాండ్ రిజర్వాయర్ గల మూడు 300 యం.యం. డయా పైప్ లైన్‌లను దిశ మార్చవలెనని ఆర్ & బి డిపార్టుమెంట్ అధికారులు కోరియున్నారు.

కావున, "భవానీపురం లారీ స్టాండ్ వద్ద ఫ్లై ఓవర్ అప్రోచ్ రోడ్డు డైవర్షన్ పైప్ లైన్‌ను 300 యం.యం. డయాతో పంపింగ్ మెయిన్ లైన్స్ వేయుట" అను వర్కుకు 2015-16 SoR మరియు మార్కెట్ ధరల ననుసరించి రూ.47.00 లక్షలకు అంచనాలు తయారు చేయటమైనది.

సదరు ఖర్చును, ప్రభుత్వము వారు ఫ్లై ఓవర్ బ్రిడ్జికి ఆటంకము కలుగకుండా పైపు లైన్ల తొలగింపు మరియు పున: నిర్మాణము కొరకు కేటాయించిన రూ.2,232.30 లక్షల పనుల నిధులలో మిగిలిన రూ.94 లక్షల నుండి పొందుటకు పాలనాపరమైన ఆమోదము కొరకు స్టాండింగ్ కమిటీ వారి ముందుంచటమైనది.
(Rc.No.E6-155567/2016)

3/423- విజయవాడ నగరపాలక సంస్థ, సర్కిల్-1, 29వ డివిజన్‌లోని ఫిలిడెల్ఫియా చర్చి రోడ్డుకు బి.టి.రోడ్డు వేయుటకు గౌరవనీయులైన పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు గారు మరియు 29వ డివిజన్ కార్పోరేటర్ గారి అభ్యర్ధన మేరకు ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు తారు రోడ్డు, భూగర్భ మురుగు నీటి పారుదల పైపు లైను మరియు రోడ్డు ఇరు వైపుల సి.సి. డ్రైయిన్ నిర్మించుటకుగాను రూ.34.73 లక్షలతో అంచనాలు తయారు చేయటమైనది.

తదుపరి వెలగపూడి నందు గౌరవ ఎం.ఏ., అండ్ యు.డి. డిపార్టుమెంట్ మంత్రి గారితో జరిగిన మీటింగ్ నందు పశ్చిమ నియోజకవర్గం ఎం.ఎల్.ఏ., గారి అభ్యర్ధన మేరకు గవర్నమెంట్ వారి నిధులు మంజూరు చేయుటకు హామీ ఇచ్చియున్నారు. కావున, ఈ పనికి అవసరమగు మొత్తమును ఆ నిధుల నుండి వాడుకొనునట్లు కమీషనర్ గారు ఆదేశించియున్నందున, పని ఆవశ్యకత దృష్ట్యా సదరు ఖర్చును అనగా రూ.34.73 లక్షలు, పశ్చిమ నియోజకవర్గం ఎం.ఎల్.ఏ., గార్కి గవర్నమెంట్ వారిచ్చిన హామీ నిధుల నుండి పొందుటకు పాలనాపరమైన ఆమోదము కొరకు స్టాండింగ్ కమిటీ వారి ముందుంచడమైనది.
(ఆర్.సి.ఇ6-155746/2016)

4/424 - విజయవాడ నగరపాలక సంస్థ నందు ప్రతి రోజు షుమారు 550 మెట్రిక్ టన్నుల చెత్త ఉత్పన్నమగుచున్నది. తదుపరి ఈ చెత్తను నగరంలో వివిద వార్డుల యందు ఉంచిన డంపర్ బిన్నులు నిండిన పిదప డంపర్ ప్లేసర్ వాహనముల ద్వారా ట్రాన్సఫర్ స్టేషన్స్‌కు తరలించుట జరుగుచున్నది. ప్రస్తుతం 9 నెంబర్ల బిగ్ టిప్పర్ వాహనములు వినియోగించుట జరుగుచున్నది. ఈ క్రమములో బిగ్ టిప్పర్ వాహనముల యొక్క నిర్వహణ, వీటి కొరకు ఉపయోగించు ఇంధనముల వినియోగము ఇబ్బందికరముగా ఉన్నందున, ఈ బిగ్ టిప్పర్ వాహనముల ద్వారా చెత్తను తరలింపు ప్రక్రియను అవుట్ సోర్సింగ్ చేయుటకు ప్రతిపాదించటమైనది.

సదరు ప్రక్రియను అవుట్ సోర్సింగ్ చేయుట ద్వారా విజయవాడ నగరపాలక సంస్థకు ఈ క్రింద తెలిపిన లాభములు కలుగునని తెలియచేయటమైనది.

1) బిగ్ టిప్పర్ వాహనముల యొక్క రిపేర్ల నిర్వహణ సత్వరమే పూర్తి అగును.
2) ఇంధనము యొక్క వృధా వినియోగము తగ్గుతుంది.
3) డ్రైవర్లు మరియు క్లీనర్ల యొక్క నిర్వహణ మరియు కేటాయింపు భారం తగ్గుతుంది.

ఈ ప్రతిపాదిత వ్యవస్థ నందు టెండరుదారుడు విజయవాడ నగరపాలక సంస్థ యొక్క ప్రస్తుతం వినియోగించుచున్న బిగ్ టిప్పర్ వాహనములు వినియోగించుకొనుచూ వాటి యొక్క రిపేర్లు, వాహనమునకు కావలసిన ఇందన ఏర్పాట్లు మరియు డ్రైవర్లు, క్లీనర్లను ఏర్పాటు చేసుకొని చెత్తను ట్రాన్సఫర్ స్టేషన్ల నుండి డంపింగ్ యార్డుకు తరలించవలసియున్నది.

సదరు ప్రతిపాదనను 2 నెలలకు చేయుటకుగాను అంచనాలు తయారు చేయగా రూ.47,71,000/-లు అగుచున్నది. కావున విజయవాడ నగరపాలక సంస్థ యొక్క బిగ్ టిప్పర్ వాహనములను వినియోగించుకొని అజిత్‌సింగ్‌నగర్ మరియు ఆటోనగర్ నందు గల ట్రాన్సఫర్ స్టేషన్ల నుండి డంపింగ్ యార్డుకు తరలింపునకు 2 నెలలకుగాను అయిన అంచనాలు మొత్తం రూ.47,71,000/-లు విజయవాడ నగరపాలక సంస్థ శానిటేషన్ కొరకు కేటాయించబడిన నిధుల నుండి ఖర్చు చేయుటకు పరిపాలనాపరమైన ఆమోదం కొరకు మరియు టెండర్లు పిలుచుట కొరకు ఆమోదం కోరుచూ స్థాయీ సంఘం వారి ముందుంచడమైనది.

(Rc.V1-157067/16)

5/425 - స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.30/292, తేది: 19-09-2016 నందు 24 మంది సెక్యూరిటీ సిబ్బందికి సంబంధించి ది.01-07-2016 నుండి ది.31-03-2017 వరకు సంబంధించిన టెండరును ఆమోదము కొరకు ఉంచిన దాన్పై పూర్తి సమాచారముతో తదుపరి సమావేశము నందు ఉంచవలసినదిగా తీర్మానించడమైనది.

విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని వివిధ ఆస్తులు అనగా స్విమ్మింగ్ పూల్స్, ఆసుపత్రులు, ఇండోర్ మరియు అవుట్ డోర్ స్టేడియంలు మరియు కమీషనర్ గారి బంగ్లా వగైరాలను పరిరక్షించుటకుగాను సెక్యూరిటీ సిబ్బందికి టెండరు ప్రక్రియ నిర్వహించి కాంట్రాక్టరు ద్వారా నియమించటం జరుగుచున్నది.

సదరు సెక్యూరిటీ సిబ్బందికి కూడా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం అవుట్ సోర్సింగ్ వర్కర్ల మాదిరిగానే నెలకు రూ.11,000/-లు చొప్పున చెల్లించుటకు నిర్ణయించి టెండరు ప్రక్రియ నిర్వహించడమైనది. టెండర్ల యందు 6 గురు కాంట్రాక్టర్లు పాల్గొని వారి ధరను సూచించినారు. సదరు టెండర్లలో మెస్సర్స్ గూర్ఖా సెక్యూరిటీ సర్వీసెస్ రిప్రజెంటెడ్ బై శ్రీమతి R.P. కుమారి గారు మిగిలిన వారి కన్నా తక్కువ ధర రూ.11,001/-లు మాత్రమే నమోదు చేసినారు. ప్రభుత్వం వారి ఉత్తర్వుల ప్రకారం వర్కరునకు కనీసం వేతనం చెల్లించవలెను. సదరు వేతనం నుండి ఎంప్లాయ్ వాటాగా E.S.I. 1.75%, EPF వాటాగా 12%, ఇన్‌కంటాక్స్ 2.24% మినహాయించి,

మిగిలిన మొత్తం సంబంధిత కాంట్రాక్టర్ గారి బ్యాంకు ఎకౌంటుకు జమ చేయటం జరుగును. కాంట్రాక్టర్‌నకు కేవలం సర్వీసు ఛార్జీలు మాత్రమే చెల్లించబడును.

విజయవాడ నగరపాలక సంస్థలో గత కొన్ని సంవత్సరములుగా 24 మంది సెక్యూరిటీ సిబ్బంది పనిచేయుచున్నారు. ప్రస్తుతము వారు పనిచేయుచున్న ప్రదేశం, పేరు ఈ దిగువన పేర్కొనబడినది.

| వరుస సంఖ్య | సెక్యూరిటీ సిబ్బంది పేరు | పనిచేయుచున్న ప్రదేశము | ఎప్పటి నుండి పనిచేయుచున్న వివరము (సంవత్సరములలో) |
|---|---|---|---|
| 1 | M. కృష్ణ | ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియం | 5 |
| 2 | కె. ఆనంద్ కుమార్ | ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియం | 5 |
| 3 | జి.ఆర్.సి.వి. ప్రసాద్ | ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియం | 4 |
| 4 | బి. ఆనంద్ కుమార్ | ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియం | 4 |
| 5 | జె. శ్రీనివాస రెడ్డి | మాకినేని బసవపున్నయ్య మున్సిపల్ కార్పొరేషన్ స్టేడియం | 7 |
| 6 | పి. రెడ్డి రాజు | మాకినేని బసవపున్నయ్య మున్సిపల్ కార్పొరేషన్ స్టేడియం | 7 |
| 7 | ఎన్. కాశయ్య | మాకినేని బసవపున్నయ్య మున్సిపల్ కార్పొరేషన్ స్టేడియం | 7 |
| 8 | జి. నిర్మల బాబు | సర్‌విజ్జీ స్విమ్మింగ్ పూల్ | 7 |
| 9 | ఆర్. గౌతమ్ | సర్‌విజ్జీ స్విమ్మింగ్ పూల్ | 1 |
| 10 | ఎస్.డి. మహబూబ్ జానీ | చెన్నుపాటి రామకోటయ్య మున్సిపల్ కార్పొరేషన్ ఇన్‌డోర్ స్టేడియం | 7 |
| 11 | కె. శివ నారాయణ | చెన్నుపాటి రామకోటయ్య మున్సిపల్ కార్పొరేషన్ ఇన్‌డోర్ స్టేడియం | 7 |
| 12 | డి. కృష్ణప్రసాద్ | గురునానక్ కాలనీ, స్విమ్మింగ్ పూల్ | 7 |
| 13 | డి. రాంబాబు | గురునానక్ కాలనీ, స్విమ్మింగ్ పూల్ | 7 |
| 14 | కె. చంద్ర శేఖర్ | షేక్ రాజాసాహెబ్ మున్సిపల్ మెడికల్ మెటర్నిటీ హోమ్ | 10 |
| 15 | పి. లక్కన్ | షేక్ రాజాసాహెబ్ మున్సిపల్ మెడికల్ మెటర్నిటీ హోమ్ | 1 |
| 16 | కె. వెంకట రమణ | షేక్ రాజాసాహెబ్ మున్సిపల్ మెడికల్ మెటర్నిటీ హోమ్ | 10 |
| 17 | టి. కమల్ | కమీషనర్ గారి బంగ్లా | 10 |
| 18 | యస్.కె. జలాలుద్దీన్ | కమీషనర్ గారి బంగ్లా | 11 |
| 19 | యస్.కె. ఖాజా మొహిద్దీన్ | కమీషనర్ గారి బంగ్లా | 11 |
| 20 | ఆర్.చెంచయ్య | రామ ప్రియనగర్, మున్సిపల్ మెడికల్ మెటర్నిటీ హోమ్ | 7 |
| 21 | జి. సుబ్బారావు | కృష్ణలంక మున్సిపల్ మెడికల్ మెటర్నిటీ హోమ్ | 9 |
| 22 | యం. పెద్దులు | కృష్ణలంక మున్సిపల్ మెడికల్ మెటర్నిటీ హోమ్ | 5 |
| 23 | కె. రామయ్య | రాజీవ్ నగర్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ | 1 |
| 24 | పి. పాల్ | రాజీవ్ నగర్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ | 1 |

ప్రస్తుతము కార్పోరేషన్‌లో అమలులో ఉన్న నియమ నిబంధనల ప్రకారం సదరు సబ్జెక్ట్‌ను కొనుగోళ్ళ కమిటీ వారి ముందుంచగా, సదరు కమిటీ వారు తక్కువ ధర నమోదు చేసిన మెస్సర్స్ గూర్ఖా సెక్యూరిటీ సెర్వీసెస్ రిప్రజెంటెడ్ బై శ్రీమతి ఆర్.పి.కుమారి గారి టెండరును ది.12-07-2016న ఆమోదమునకు సిఫార్సు చేసినారు.

కావున, గూర్ఖా సెక్యూరిటీ సర్వీసెస్ రిప్రజెంటెడ్ బై శ్రీమతి ఆర్.పి.కుమారి గారి టెండరును ది.01-07-2016 నుండి ది.31-03-2017 వరకు అనగా 9 నెలలకు అగు వ్యయము మొత్తము రూ.27,65,000/- (24 Nos. x 9 Months x Rs.11,001 = Rs.23,76,216 + ESI + EPF Employer Share Rs.3,88,750/-) మంజూరు చేయవలసినదిగా స్థాయీ సంఘము వారిని కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది.

టెండర్లు సకాలములో ఖరారు చేయనందున, ది.01-04-2016 నుండి ది.30-06-2016 వరకు 3 నెలలపాటు పాత కాంట్రాక్టరు అయిన మెస్సర్స్ శ్రీ సాయి మార్కెటింగ్ రిప్రజెంటెడ్ శ్రీమతి E.సూర్యకుమారి గారిని కొనసాగించుచూ ఆఫీసు వారు తీసుకున్న చర్యను క్రమబద్దం చేయవలసినదిగాను, అందులకు అయిన వ్యయం రూ.6,78,612/-లు కూడా మంజూరు చేయవలసినదిగా కోరడమైనది.

<u>S.C.R. No.6/312, Dt.24-10-2016</u>

అవుట్ సోర్సింగ్ కు G.O.Rt.No.4459 ఫైనాన్స్ (SMPC) శాఖ, తేది: 27-12-2006 ఎనెగ్జర్ ప్రకారం, 12వ పాయింట్ ప్రకారం ఎవరైతే టెండరుదారు మాత్రమే EPF, ESI లను చెల్లించవలయును. ప్రస్తుతము EPF, ESI లను విజయవాడ నగరపాలక సంస్థ తగ్గించి, ప్రత్యేకముగా CA వారిని టెండరుద్వారా తీసుకుని వారికి సర్వీసు టాక్స్‌తో సహా కలిపి రూ.15,00,000/-లు పైగా చెల్లించుచున్నారు. కావున, టెండరుదారుల తరపున VMC చెల్లించుచున్న సర్వీసు ఛార్జీలను టెండరుదారులే చెల్లించవలెను. కావున, ప్రతి వర్కరుకు రూ.40/-లు ఆఫీసుకు ఖర్చు అవుతున్నది. కాబట్టి ప్రతి నెలా ప్రతి వర్కరు నుండి రూ.40/-లు లేదా రూ.50/-లు మినహాయించుటకు తీర్మానించడమైనది.

తీర్మానము నెం.6/312, తేది: 24-10-2016 నందు లోయస్ట్ టెండరు అనగా M/s.గూర్ఖా సెక్యూరిటీ సర్వీసెస్ టెండరును ఆమోదించినట్లుగా పేర్కొనని కారణముగా సదరు లోయస్ట్ టెండరును ఆమోదించుటకుగాను మరియు ది.01-04-2016 నుండి ది.30-06-2016 వరకు 3 నెలలపాటు పాత కాంట్రాక్టర్ అయిన మెస్సర్స్ శ్రీ సాయి మార్కెటింగ్‌వారితోనే కొనసాగించిన సెక్యూరిటీ స్టాఫ్‌నకు చెల్లించిన మొత్తము రూ.6,78,612/-లను ర్యాటిఫై చేయవలసినదిగా కోరుతూ స్థాయీ సంఘం వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవడమైనది.

(Rc.F15-123694/2016)

6/426- ది.31-07-2014న వయోపరిమితి కారణముగా పదవీ విరమణ చేసిన శ్రీ యస్.యం. సుభాని, జూనియర్ అసిస్టెంటు గారికి జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ నెం. SA No.MC/SP-4420/1129/P-2/2016-17, Dt.15-11-2016 నందు ఈ దిగువ తెలిపిన విధముగా 2015 పి.ఆర్.సి. ప్రకారం సవరించిన పదవీ విరమణ పింఛను లాభములను మంజూరు చేయుటకు సిపార్సు చేసినారు.

1) a) ప్రస్తుతము 2015 పి.ఆర్.సి. ప్రకారము సవరించిన పదవీ విరమణ పింఛను నెలకు రూ.16,050/-లు చొప్పున పింఛనుదారుకు 2015 పి.ఆర్.సి. నిబంధనల మేరకు ది.01-08-2014 నుండి చెల్లించబడును.

b) గతములో జిల్లా ఆడిట్ అధికారి గారి లేఖ SA No.MC/004420/SP/P-2/1129/2014-15, తేది.22-10-2014 ప్రకారము, మరియు స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.153, Dt.24-11-2014 ప్రకారము పదవీ విరమణ పింఛను నెలకు రూ.7,586/-లు చొప్పున పింఛనుదారుకు

ది.01-08-2014 నుండి మంజూరు చేయబడినది. మరియు పదవీ విరమణ పారితోషికం రూ.4,45,315/-లు మంజూరు చేయబడినది.

c) ప్రస్తుతము ఆథరైజ్ చేయబడిన రివైజుడు పదవీ విరమణపింఛను..రూ.16,050/-
గతములో ఆథరైజ్ చేయబడిన పదవీ విరమణ పింఛను రూ. 7,586/-
ఇంకనూ చెల్లించవలసిన వ్యత్యాసము రూ. 8,464/-

d) ప్రస్తుతము ఆథరైజ్ చేయబడిన పదవీ విరమణ పారితోషికము. రూ.5,76,817/-
గతములో ఆథరైజ్ చేయబడిన పదవీ విరమణ పారితోషికము. రూ.4,45,315/-
ఇంకనూ చెల్లించవలసిన వ్యత్యాసము రూ. 1,31,502/-

2) 2015-PRC ప్రకారము సవరించిన కుటుంబ పింఛను నెలకు రూ.16,050/-లు చొప్పున పింఛనుదారుడు మరణించిన మరుసటి తేదీ నుండి 7 సంవత్సరముల తరువాత, లేదా ది.04-07-2021 వరకు, ఏది ముందయితే అప్పటి వరకు, ఆ తదుపరి ది.05-07-2021 నుండి నెలకు రూ.10,251/-లు చొప్పున చెల్లించబడును.

కావున, సదరు 2015 PRC ప్రకారము సవరించిన పదవీ విరమణ పింఛను లాభములను శ్రీ యస్.యం. సుభాని, రిటైర్డు జూనియర్ అసిస్టెంటు గారికి మంజూరు చేయుటకుగాను అనుమతి కోరుచూ స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.C11-148364/2016) E.No.120046/2016) (1)

7/427- ది.31-07-2014న వయోపరిమితి కారణముగా పదవీ విరమణ చేసిన శ్రీ యస్.యం. సుభాని, జూనియర్ అసిస్టెంటు గారికి జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ నెం.SA No.MC/SP-004420/1129/P-2/2016-17, Dt.15-11-2016 నందు ఈ దిగువ తెలిపిన విధముగా 2015 పి.ఆర్.సి. ప్రకారం సవరించిన కమ్యూటేషను పింఛను లాభములను మంజూరు చేయుటకు సిపార్సు చేసినారు.

1) a) ప్రస్తుతము 2015 పి.ఆర్.సి. ప్రకారము సవరించిన కమ్యూటేషను వాల్యూ రూ.6,44,902/-లు ఒకే మొత్తముగాను, ("C"లో తెలిపిన విధముగా)

b) గతములో జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ నెం.SA No.1713/P-2/2015-16, తేది.06-10-2015 ప్రకారము, మరియు స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.267, Dt.26-11-2015 ప్రకారము కమ్యూటేషను వాల్యూ రూ.3,04,771/-లు మంజూరు చేయబడినది.

c) ప్రస్తుతము ఆథరైజ్ చేయబడిన కమ్యూటేషను వాల్యూ రూ.6,44,902/-
గతములో ఆథరైజ్ చేయబడిన కమ్యూటేషను వాల్యూ రూ.3,04,771/-
ఇంకనూ చెల్లించవలసిన వ్యత్యాసము రూ.3,40,131/-

2) కమ్యూటేషన్ వాల్యూ మంజూరు చేయబడి పింఛనుదారుకు చెల్లించిన తేదీ నుండి గానీ, లేదా కమ్యూటేషను వాల్యూ నిర్ణయించబడిన తేది నుండి 3 నెలలు దాటిన నాటి నుండి గానీ ఏది ముందయితే అప్పటి నుండి తన పింఛను రూ.16,050/-ల నుండి రూ.6,420/-లు మినహాయింపుచేసి మిగిలిన రూ.9,630/-లు చెల్లించబడును.

కావున, సదరు 2015 PRC ప్రకారము సవరించిన కమ్యూటేషను పింఛను లాభములను శ్రీ యస్.యం. సుభాని, రిటైర్డు జూనియర్ అసిస్టెంటు గారికి మంజూరు చేయుటకుగాను అనుమతి కోరుచూ స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.C11-148364/2016) E.No.120046/2016) (2)

8/428 - ది.03-09-2015న చనిపోయిన శ్రీ శేషపు సీతారామయ్య, కోడ్ నెం.4454, పబ్లిక్ హెల్త్ వర్కరు గారికి జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ నెం.Lr.SA/MC/004653/FP/P2/2016-17, Dt.01-10-2016 నందు ఈ దిగువ తెలిపిన పింఛను లాభములను సదరు పబ్లిక్ హెల్త్ వర్కరు గారి భార్య శ్రీమతి శేషపు సింహాచలం గారికి మరియు వారి కుమారులు శ్రీ శేషపు రాంబాబు, శ్రీ శేషపు దుర్గా ప్రసాద్ వారికి నిర్ణయించి పంపినారు:

1) శ్రీమతి ఎస్.సింహాచలం గారికి కుటుంబ పింఛను నెలకు రూ.16,170/- చొప్పున ది.04-09-2015 నుండి
2) పదవీ విరమణ పారితోషికము రూ.4,43,916/-లు మూడు సమాన భాగములుగా,
3) కుటుంబ పింఛను నెలకు రూ.16,170/-లు చొప్పున మరణించిన తేదీ నుండి 7 సంవత్సరముల తరువాత లేదా ది.03-09-2022 వరకు ఏది ముందైతే అంతవరకు తదుపరి ది.04-09-2022 నుండి నెలకు రూ.9,702/-లు చొప్పున పింఛను నిబంధనల మేరకు చెల్లించవలయును.

కావున, సదరు పింఛను లాభములు లేటు శేషపు సీతారామయ్య, కోడ్ నెం.4454, పి.హెచ్.వర్కరు గారి భార్య శ్రీమతి శేషపు సింహాచలం గారికి మరియు వారి కుమారులు శ్రీ శేషపు రాంబాబు, శ్రీ శేషపు దుర్గా ప్రసాద్ గారికి మంజూరు చేయుటకుగాను స్థాయీ సంఘం వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.F4-135926/2016)

9/429- ది.01-03-2016న చనిపోయిన శ్రీ గుత్తికొండ కోటేశ్వర రావు, కోడ్ నెం.4163, పబ్లిక్ హెల్త్ వర్కరు గారికి జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ నెం.Lr.SA/MC/004652/FP/P2/2016-17, Dt.01-10-2016 నందు ఈ దిగువ తెలిపిన పింఛను లాభములను సదరు పబ్లిక్ హెల్త్ వర్కరు గారి భార్య శ్రీమతి గుత్తికొండ కానుకమ్మ గారికి నిర్ణయించి పంపినారు :

1) శ్రీమతి గుత్తికొండ కానుకమ్మ గారికి కుటుంబ పింఛను నెలకు రూ.16,170/-లు చొప్పున ది.01-03-2016 నుండి
2) పదవీ విరమణ పారితోషికము రూ.4,52,975/-లు,
3) కుటుంబ పింఛను నెలకు రూ.16,170/-లు చొప్పున మరణించిన తేదీ నుండి 7 సంవత్సరముల తరువాత లేదా ది.01-03-2023 వరకు ఏది ముందైతే అంతవరకు తదుపరి ది.02-03-2023 నుండి నెలకు రూ.9,700/-లు చొప్పున పింఛను నిబంధనల మేరకు చెల్లించవలయును.

కావున, సదరు పింఛను లాభములు లేటు గుత్తికొండ కోటేశ్వర రావు, కోడ్ నెం.4163, పి.హెచ్.వర్కరు గారి భార్య శ్రీమతి గుత్తికొండ కానుకమ్మ గారికి మంజూరు చేయుటకుగాను స్థాయీ సంఘం వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.F3-124879/2016)

10/430- ది.22-04-2016న చనిపోయిన శ్రీ కర్నాటి చిన్న వెంకటేశ్వర్లు, కోడ్ నెం.2357, పబ్లిక్ హెల్త్ వర్కరు గారికి జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ నెం.Lr.SA/MC/004662/FP/P2/2016-17, Dt.26-10-2016 నందు ఈ దిగువ తెలిపిన పింఛను లాభములను సదరు పబ్లిక్ హెల్త్ వర్కరు గారి భార్య శ్రీమతి కె.నరసమ్మ గారికి, వీరి కుమారులు: శ్రీ కె. దుర్గామల్లేశ్వర రావు గారికి, శ్రీ కె. రాజు గారికి

నిర్ణయించి పంపినారు :

1) శ్రీమతి కె.నరసమ్మ గారికి కుటుంబ పింఛను నెలకు రూ.18,035/-లు చొప్పున ది.23-04-2016 నుండి
2) పదవీ విరమణ పారితోషికము పైన పేర్కొన్న ముగ్గురికి, ఒక్కొక్కరికి రూ.2,18,143/-లు చొప్పున మూడు సమాన భాగాలుగా అనగా రూ.6,54,429/-ల మొత్తమును,
3) కుటుంబ పింఛను నెలకు రూ.18,035/-లు చొప్పున మరణించిన తేదీ నుండి 7 సంవత్సరముల తరువాత లేదా ది.21-04-2023 వరకు ఏది ముందైతే అంతవరకు తదుపరి ది.22-04-2023 నుండి నెలకు రూ.10,821/-లు చొప్పున పింఛను నిబంధనల మేరకు చెల్లించవలయును.

కావున, సదరు పింఛను లాభములు లేటు కర్నాటి చిన్న వెంకటేశ్వర్లు, కోడ్ నెం.2357, పి.హెచ్.వర్కరు గారి భార్య శ్రీమతి కె.నరసమ్మ గారికి, వీరి కుమారులు: శ్రీ కె.దుర్గామల్లేశ్వర రావు గారికి, శ్రీ కె.రాజు గారికి మంజూరు చేయుటకుగాను స్థాయీ సంఘం వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.F3-141778/2016)

11/431- ది.21-09-2015న చనిపోయిన శ్రీ గోసాల సుందర రావు, కోడ్ నెం.4466, పబ్లిక్ హెల్త్ వర్కరు గారికి జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ నెం.Lr.SA/MC/004655/FP/P2/2016-17, Dt.01-10-2016 నందు ఈ దిగువ తెలిపిన పింఛను లాభములను సదరు పబ్లిక్ హెల్త్ వర్కరు గారి భార్య శ్రీమతి జి.దుర్గమ్మ గారికి, వీరి కుమారులు: శ్రీ జి.సురేష్ గారికి, శ్రీ జి. రమేష్ గారికి, శ్రీ జి.రాఘువులు గారికి నిర్ణయించి పంపినారు :

1) శ్రీమతి జి.దుర్గమ్మ గారికి కుటుంబ పింఛను నెలకు రూ.16,170/-లు చొప్పున ది.22-09-2015 నుండి
2) పదవీ విరమణ పారితోషికము పైన పేర్కొన్న నలుగురికి కూడా, ఒక్కొక్కరికి రూ.1,10,979/-లు చొప్పున నాలుగు సమాన భాగాలుగా అనగా రూ.4,43,916/-లు చెల్లించవలెను.
3) కుటుంబ పింఛను నెలకు రూ.16,170/-లు చొప్పున మరణించిన తేదీ నుండి 7 సంవత్సరముల తరువాత లేదా ది.30-06-2022 వరకు ఏది ముందైతే అంతవరకు తదుపరి ది.01-07-2022 నుండి నెలకు రూ.9,702/-లు చొప్పున పింఛను నిబంధనల మేరకు చెల్లించవలయును.

కావున, సదరు పింఛను లాభములు లేటు గోసాల సుందర రావు, కోడ్ నెం.4466, పి.హెచ్.వర్కరు గారి భార్య శ్రీమతి జి.దుర్గమ్మ గారికి, వీరి కుమారులు: శ్రీ జి. సురేష్ గారికి, శ్రీ జి.రమేష్ గారికి, శ్రీ జి.రాఘువులు గారికి మంజూరు చేయుటకుగాను స్థాయీ సంఘం వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.F3-127078/2016)

12/432- ది.08-01-2016న చనిపోయిన శ్రీ దేరంగుల వేదాద్రి, కోడ్ నెం.6036, పబ్లిక్ హెల్త్ వర్కరు గారికి జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ నెం.Lr.SA/MC/004656/FP/P2/2016-17, Dt.01-10-2016 నందు ఈ దిగువ తెలిపిన పింఛను లాభములను సదరు పబ్లిక్ హెల్త్ వర్కరు గారి భార్య శ్రీమతి డి..వెంకట రమణ గారికి, వీరి కుమారులు: శ్రీ డి.గోపీచంద్ గారికి, శ్రీ డి. నరసింహ స్వామి గారికి

నిర్ణయించి పంపినారు :

1) శ్రీమతి డి.వెంకట రమణ గారికి కుటుంబ పింఛను నెలకు రూ.9,750/-లు చొప్పున ది.09-08-2016 నుండి
2) పదవీ విరమణ పారితోషికము ఒక్కొక్కరికి రూ.65,550/-లు చొప్పున మూడు సమాన భాగాలుగా అనగా రూ.1,96,650/-లు మంజూరు చేయడమైనది.
3) కుటుంబ పింఛను నెలకు రూ.9,750/-లు చొప్పున మరణించిన తేదీ నుండి 7 సంవత్సరముల తరువాత లేదా ది.08-01-2023 వరకు ఏది ముందైతే అంతవరకు తదుపరి ది.09-01-2023 నుండి నెలకు రూ.5,850/-లు చొప్పున పింఛను నిబంధనల మేరకు చెల్లించవలయును.

కావున, సదరు పింఛను లాభములు లేటు శ్రీ దేరంగుల వేదాద్రి, కోడ్ నెం.6036, పి.హెచ్.వర్కరు గారి భార్య శ్రీమతి డి.వెంకట రమణ గారికి, వీరి కుమారులు: శ్రీ డి. గోపీచంద్ గారికి, శ్రీ డి.నరసింహ స్వామి గారికి మంజూరు చేయుటకుగాను స్థాయీ సంఘం వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.F3-124028/2016)

13/433- విజయవాడ నగరపాలక సంస్థకు సంబంధించిన జనరల్ మరియు విద్యా మొదలగు పద్దుల యొక్క ది.14-11-2016 నుండి ది.19-11-2016 వరకు మరియు ది.21-11-2016 నుండి ది.26-11-2016 లతో ముగియు కాలములకు జమా ఖర్చుల వివరములు స్థాయీ సంఘము వారి సమావేశమునకు రికార్డు చేయు నిమిత్తము ఉంచుతూ దీనితో జతపర్చడమైనది.

(Rc.EOA.No.1/96(B2)

సెక్రటరీ i/c.,
విజయవాడ నగరపాలక సంస్థ.

టు:
స్థాయీ సంఘ ఛైర్‌పర్సన్ మరియు మేయరు గారికి,
స్థాయీ సంఘ సభ్యులకు.
నకలు: డిప్యూటీ మేయరు గారికి,
" అదనపు కమీషనర్ (జనరల్) గారికి,
" అందరు అధికారులకు,
" ఎగ్జామినర్ ఆఫ్ అక్కౌంట్సు గారికి,
" కమీషనరు గారి టేబులునకు.
" నోటీసు బోర్డునకు.

## ది.23-12-2016 శుక్రవారం సాయంత్రం గం.4-30 ని.లకు జరుగు స్థాయీ సంఘ సాధారణ సమావేశములో స్థాయీ సంఘ ఛైర్‌పర్సన్ మరియు మేయరు గారి అనుమతితో ప్రవేశపెట్టబడిన అదనపు అంశములు

14/434 - విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్-2 ఏరియాలో క్రొత్తగా నిర్మించిన / నిర్మిస్తున్న MANA (NAMMA / BIO TYPE) TOILETS 9 ప్రదేశాలలో నిర్వహణ కొరకు సదరు టాయిలెట్ కాంప్లెక్సునకు ప్రతిరోజు ఈ క్రింది తెలిపిన విధముగా వినియోగించబడుటకు అంచనాలు తయారు చేయడమైనది.

| క్రమ సంఖ్య | స్థలము | మరుగు దొడ్ల సంఖ్య | వాడుకొను వారు సంఖ్య యూనిట్/రోజు | ఒక్క రోజు ధర | నెలకి మొత్తము | సంవత్సరమునకు మొత్తము (అప్ సెట్ వాల్యూ) |
|---|---|---|---|---|---|---|
| 1 | BSNL Bhavan, Chuttugunta | 9 | 25 | 5/- | 33750.00 | 4,05,000.00 |
| 2 | Near Indian Bank ATM, BRTS Road | 5 | 20 | 5/- | 15000.00 | 1,80,000.00 |
| 3 | Near Government Press | 5 | 20 | 5/- | 15000.00 | 1,80,000.00 |
| 4 | Near AKTPM School | 5 | 10 | 5/- | 7500.00 | 90,000.00 |
| 5 | Sambamurthy Road near Kurmaiah Bridge | 5 | 25 | 5/- | 18750.00 | 2,25,000.00 |
| 6 | At Ansari Park | 5 | 30 | 5/- | 22500.00 | 2,70,000.00 |
| 7 | Bio Toilets at Alankar Junction | 5 | 25 | 5/- | 18750.00 | 2,25,000.00 |
| 8 | Near Kesineni Travels, Hanumanpet | 5 | 25 | 5/- | 18750.00 | 2,25,000.00 |
| 9 | Madhura Nagar Near Railway Track, Pappula Mill Road. | 3 | 15 | 5/- | 6750.00 | 81,000.00 |

పై తెలిపిన TOILETS వినియోగము కొరకు ప్రతి మనిషికి రూ.5-00 లు చొప్పున యూజర్ ఛార్జి వసూలు చేయుటకు ప్రతి బ్లాకుకు అప్ సెట్ విలువ ఒక్క సంవత్సరం కాలం పాటు నిర్వహణ చేసుకొనుటకుగాను అంచనాలు తయారు చేయడమైనది.

కావున, ప్రతి మనిషికి రూ.5-00 లు చొప్పున యూజర్ ఛార్జి వసూలు చేయుటకు ఒక్క సంవత్సరం కాలం పాటు నిర్వహణ చేసుకొనుటకుగాను పైన తెలిపిన అప్‌సెట్ విలువతో షార్ట్ టెండర్లు పిలుచుటకు స్థాయీ సంఘం వారి ఆమోదం కొరకు ఉంచడమైనది.
(Rc.E11-156999/2012)

15/435 - విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్-III ఇంజనీరింగు సెక్షన్ పరిధిలో బహిరంగ మలమూత్ర విసర్జన నిర్మూలనలో భాగంగా ప్రభుత్వ జనరల్ హాస్పటల్ మరియు గిరిపురం వద్ద (ఇందిరా గాంధీ మునిసిపల్ స్టేడియం ప్రక్కన) నమ్మ టాయిలెట్స్ నిర్మించడమైనది.

అందుపై స్థానిక శానిటరీ ఇన్‌స్పెక్టర్ గార్ల ద్వారా సేకరించిన వివరాలను అనుసరించి ప్రభుత్వ జనరల్ హాస్పటల్ వద్ద నిర్మించిన 6 క్లోజెట్‌లను రోజుకు షుమారు 250 మంది మరియు గిరిపురం వద్ద (ఇందిరాగాంధీ మునిసిపల్ స్టేడియం ప్రక్కన) నిర్మించిన 10 క్లోజెట్‌లను రోజుకు షుమారు 125 మంది వినియోగించుకొనగలరని తెలియుచున్నది.

పై రెండు చోట్ల కలిపి రోజుకు షుమారు 375 మంది ప్రజలు వినియోగించుకొన్నందుకుగాను నగరంలోని వివిధ ప్రదేశములలో ప్రస్తుతం పబ్లిక్ టాయిలెట్ వినియోగించుకొన్నందుకు ఒక మనిషికి వసూలు చేయుచున్న విధముగా రూ.5 లు చొప్పున నెలకు షుమారు రూ.56,250-00 లు చొప్పున సంవత్సరమునకు రూ.6,75,000-00 వసూలు చేయుటకు అవకాశం ఉన్నది.

కావున, సదరు టాయిలెట్‌లను ఒక సంవత్సరం పాటు నిర్వహించుకొనుటకు నగరపాలక సంస్థకు చెల్లించవలసిన అప్‌సెట్ వాల్యూ రూ.6,75,000-00 లతో టెండర్లు పిలుచుటకుగాను స్థాయీ సంఘం వారి ముందుంచిన ఆఫీసు వారి సూచన చదవడమైనది.
(Rc.EE3-158673/2016)

16/436 - విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్-I ఏరియాలో చిట్టిగారి పార్క్, కె.జి. మార్కెట్ మరియు దుర్గా ఘాట్ వద్ద కొత్తగా నిర్మించిన MANA TOILETS (NAMMA TYPE) వినియోగమునకు సిద్ధముగా ఉన్నదనియు సదరు టాయిలెట్ కాంప్లెక్స్‌నకు ప్రతి రోజు ఈ క్రింది తెలిపిన విధముగా వినియోగించబడును.

| క్రమ సంఖ్య | స్థలము | మరుగుదొడ్ల సంఖ్య | వాడుకొను వారు సంఖ్య యూనిట్/ రోజు | ఒక్క రోజు ధర | నెలకి మొత్తము | సంవత్సర మునకు మొత్తము (అప్‌సెట్ వాల్యూ) |
|---|---|---|---|---|---|---|
| 1 | చిట్టి పార్కు వెస్ట్ సైడ్ | 4 | 25 | 5/- | 15000 | 1,80,000-00 |
| 2 | కె.జి. మార్కెట్ | 5 | 50 | 5/- | 37500 | 4,50,000-00 |
| 3 | దుర్గా ఘాట్ | 7 | 100 | 5/- | 105000 | 12,60,000-00 |

కావున, MANA TOILETS (NAMMA TYPE) టాయిలెట్స్‌లను ఒక్క మనిషి టాయిలెట్ కాంప్లెక్స్ వినియోగించుకున్నందుకుగాను పై తెలిపిన విధముగా వసూళ్లు చేసుకొనుటకు సదరు టాయిలెట్స్‌ను ఒక్క సంవత్సరము కాలముపాటు నిర్వహణ చేసుకొనుటకు అప్ సెట్ వాల్యూగా పై మొత్తమును టెండర్లు పిలుచుటకు స్థాయీ సంఘం వారి ఆమోదం కోరుచూ వ్రాసిన ఆఫీసు వారి సూచన చదవటమైనది.
(Rc.E6-157606/2016)

17/437 - ది.30-6-2016న రిటైర్ అయిన శ్రీమతి జె. మంగమ్మ, కోడ్ నెం.2055, రిటైర్డు పి.హెచ్. వర్కర్ గారికి జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ నెం.Lr.SA/MC/004618/SP/P2/2015-16, Dt. -6-2016 నందు ఈ దిగువ తెలిపిన పదవీ విరమణ పింఛను లాభములను నిర్ణయించి పంపినారు:

1) పదవీ విరమణ పింఛను నెలకు రూ.19,580/-ల చొప్పున ది.1-7-2016 నుండి,
2) పదవీ విరమణ పారితోషికము రూ.7,24,020/-లు ఒకే మొత్తముగాను,
3) కుటుంబ పింఛను నెలకు రూ.19,580/-లు చొప్పున మరణించిన తేదీ నుండి 7 సంవత్సరముల తరువాత లేదా ది.3-6-2021 వరకు ఏది ముందైతే అంత వరకు, తదుపరి ది.1-7-2021 నుండి నెలకు రూ.11,748/-లు చొప్పున పింఛను నిబంధనల మేరకు చెల్లించవలయును.

కావున, సదరు పింఛను లాభములు శ్రీమతి జె. మంగమ్మ, కోడ్ నెం.2055, రిటైర్డు పి.హెచ్. వర్కర్‌నకు మంజూరు చేయుటకుగాను స్థాయీ సంఘం వారి ముందుంచిన ఆఫీసు వారి సూచన చదవడమైనది.
(Rc.F3-124854/2016)

18/438 - ది.30-6-2016న రిటైర్ అయిన శ్రీ బొమ్మల వెంకట రమణ, కోడ్ నెం.3052, రిటైర్డు పి.హెచ్. వర్కర్ గారికి జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ నెం.Lr.SA/MC/004619/SP/P2/2015-16, Dt.30-6-2016 నందు ఈ దిగువ తెలిపిన పదవీ విరమణ పింఛను లాభములను నిర్ణయించి పంపినారు:

1) పదవీ విరమణ పింఛను నెలకు రూ.18,035/-ల చొప్పున ది.1-7-2016 నుండి,
2) పదవీ విరమణ పారితోషికము రూ.6,66,881/-లు ఒకే మొత్తముగాను,
3) కుటుంబ పింఛను నెలకు రూ.18,035/-లు చొప్పున మరణించిన తేదీ నుండి 7 సంవత్సరముల తరువాత లేదా ది.30-6-2021 వరకు ఏది ముందైతే అంత వరకు, తదుపరి ది.1-7-2021 నుండి నెలకు రూ.10,821/-లు చొప్పున పింఛను నిబంధనల మేరకు చెల్లించవలయును.

కావున, సదరు పింఛను లాభములు శ్రీ బొమ్మల వెంకట రమణ, కోడ్ నెం.3052, రిటైర్డు పి.హెచ్. వర్కర్‌నకు మంజూరు చేయుటకుగాను స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు వారి సూచన చదవడమైనది.
(Rc.F3-123845/2016)

19/439 - ది.11-3-2015న చనిపోయిన శ్రీ గాజుల వీరయ్య, కోడ్ నెం.2891, పి.హెచ్. వర్కర్ గారికి జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ నెం.Lr.SA/MC/004617/SP/P2/2015-16, Dt. -6-2016 నందు ఈ దిగువ తెలిపిన పింఛను లాభములను సదరు పబ్లిక్ హెల్త్ వర్కరు గారి భార్య శ్రీమతి జి.వీరమ్మ గారికి నిర్ణయించి పంపినారు:

1) పదవీ విరమణ పింఛను నెలకు రూ.17,085/-ల చొప్పున ది.14-3-2016 నుండి,
2) పదవీ విరమణ పారితోషికము రూ.2,10,590/-లు మూడు సమాన భాగములుగా,
3) కుటుంబ పింఛను నెలకు రూ.17,085/-లు చొప్పున మరణించిన తేదీ నుండి 7 సంవత్సరముల తరువాత లేదా ది.30-6-2021 వరకు ఏది ముందైతే అంత వరకు, తదుపరి ది.1-7-2021 నుండి నెలకు రూ.10,251/-లు చొప్పున పింఛను నిబంధనల మేరకు చెల్లించవలయును.

కావున, సదరు పింఛను లాభములు శ్రీ గాజుల వీరయ్య, కోడ్ నెం.2891, పి.హెచ్. వర్కరు గారి భార్య శ్రీమతి జి.వీరమ్మ గారికి మంజూరు చేయుటకుగాను స్థాయీ సంఘం వారి ముందుంచిన ఆఫీసు వారి సూచన చదవడమైనది.
(Rc.F3-123300/2016)

సెక్రటరీ ఇన్‌ఛార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ.

## పుర పరిపాలనా శాఖ

నుండి:
శ్రీమతి ఎ. నాగకుమారి,
సెక్రటరీ ఇన్‌ఛార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ,
విజయవాడ.

టు:
గౌరవనీయులైన స్థాయీ సంఘ ఛైర్మన్
మరియు మేయరు గారికి
మరియు స్థాయీ సంఘ సభ్యులకు,
విజయవాడ నగరపాలక సంస్థ,
విజయవాడ.

<u>తేది: 23-12-2016</u>

ఆర్యా / ఆర్యాణి,

విషయము: సమావేశములు - స్థాయీ సంఘం సాధారణ సమావేశములు - తీర్మానములు - పంపుట - గురించి.

<< <> >>

ది.23-12-2016 శుక్రవారం సాయంత్రము గం.4-30 ని.లకు జరిగిన స్థాయీ సంఘ సాధారణ సమావేశపు తీర్మానములు పంపడమైనది.

భవదీయ,

సెక్రటరీ i/c.

నకలు : డిప్యూటీ మేయరు గారికి.
,, : అందరు అధికారులకు.
,, : కమీషనర్ గారి టేబుల్‌నకు.

**ది.23-12-2016 శుక్రవారం సాయంత్రం గం.4-30 ని.లకు జరిగిన స్థాయీ సంఘ సాధారణ సమావేశపు తీర్మానములు**

| | | |
|---|---|---|
| 1/421 | -- | ధృవీకరించడమైనది. |
| 2/422 | -- | ఆమోదించడమైనది. |
| 3/423 | -- | పరిశీలనార్థము వాయిదా వేయడమైనది. |
| 4/424 | -- | పూర్తి సమాచారముతో తదుపరి సమావేశమునందుంచవలసినదిగా తీర్మానించడమైనది. |
| 5/425 | -- | తేది: 24-10-2016, తీర్మానము నెం.6/312లో ఆమోదించినందున, ఈ అంశముపై తీర్మానము అవసరము లేదు. |
| 6/426 నుండి 12/432 వరకు | -- | ఆమోదించడమైనది. |
| 13/433 | -- | రికార్డు చేయడమైనది. |
| **అదనపు అంశములపై తీర్మానములు** | | |
| 14/434 | -- | ఆమోదించడమైనది. |
| 15/435 | -- | ఆమోదించడమైనది. |
| 16/436 | -- | ఆమోదించడమైనది. |
| 17/437 నుండి 19/439 వరకు | -- | ఆమోదించడమైనది. |

సం./- కోనేరు శ్రీధర్,
స్థాయీ సంఘ ఛైర్మన్ మరియు మేయరు,
నగరపాలక సంస్థ, విజయవాడ.

// నకలు //

సెక్రటరీ ఇన్‌ఛార్జి,
నగరపాలక సంస్థ, విజయవాడ.

ఎజెండాలోని 13/433వ అంశమునకు అనుబంధము:

విజయవాడ నగరపాలక సంస్థ వాచ్.యం.సి.యాక్టు లోని సెక్షన్ 193 ననుసరించి ది.14-11-2016 నుండి ది.19-11-2016 వ తేదితో ముగియు

వారాంతపు జమా ఖర్చు వివరములు

| వివరములు | ది.14-11-16 నాటి ప్రారంభ నిల్వ | ఆదాయం | మొత్తం | ఖర్చులు | ది.19-11-2016 నాటికి అంత్యనిల్వలు |
|---|---|---|---|---|---|
| | (రూ.) | (రూ.) | (రూ.) | (రూ.) | (రూ.) |
| 1) జనరల్ ఫండ్స్ | | | | | |
| a) జనరల్ ఫండ్స్ - | 6,16,36,914 | 4,72,89,015 | 10,89,25,929 | 3,06,16,617 | 7,83,09,312 |
| b) పి.యఫ్ అక్కౌంటు | 6,84,49,604 | 3,07,12,357 | 9,91,61,961 | 33,39,000 | 9,58,22,961 |
| c) ఎస్క్రో అక్కౌంటు - యుబిఐ | 10,806 | | 10,806 | | 10,806 |
| d) ఎస్క్రో అక్కౌంటు - హడ్కో | 3,63,47,733 | | 3,63,47,733 | | 3,63,47,733 |
| 2) 13వ ఆర్ధిక సంఘము | 15,01,61,111 | | 15,01,61,111 | | 15,01,61,111 |
| 3) 14వ ఆర్ధిక సంఘము | 20,75,16,437 | | 20,75,16,437 | | 20,75,16,437 |
| 4) ఇతరఫండ్సు | | | | | |
| a) జక్కంపూడి లే అవుట్ | 87,021 | | 87,021 | | 87,021 |
| b) జె.యన్.యన్.యు.ఆర్.యం. | 14,77,41,698 | | 14,77,41,698 | | 14,77,41,698 |
| c) ఎడ్యుకేషన్ ఫండ్స్ | 3,16,68,077 | | 3,16,68,077 | | 3,16,68,077 |
| d) ఐ ఎల్ సి యస్ ఫండ్స్ | 8,50,945 | | 8,50,945 | | 8,50,945 |
| e) యం.పి.గ్రాంట్ ఫండ్స్ | 28,94,007 | | 28,94,007 | | 28,94,007 |
| f) ఎస్.జె.ఎస్.ఆర్ వై. ఫండ్స్ | 2,63,02,313 | | 2,63,02,313 | | 2,63,02,313 |
| g) పావలా వడ్డీ | 1,04,02,425 | | 1,04,02,425 | | 1,04,02,425 |
| h) బాలికా సమృద్ధియోజనా | 67,750 | | 67,750 | | 67,750 |
| i) రాజీవ్ పల్లెబాట | 15,79,405 | | 15,79,405 | | 15,79,405 |
| j) రే | 1,88,20,565 | | 1,88,20,565 | | 1,88,20,565 |
| k) ఎసిడిపి/ఎస్.డి.ఎఫ్ | 79,64,793 | | 79,64,793 | | 79,64,793 |
| l) రోడ్లు గ్రాంట్ | 7,44,95,700 | | 7,44,95,700 | | 7,44,95,700 |
| m) స్టేట్ ఫైనాన్స్ కమీషన్ ఫండ్స్ | 36,79,543 | | 36,79,543 | | 36,79,543 |
| n) లబ్దిదారుల వాటా (జెఎన్ఎన్యుఆర్యం) | 3,95,09,279 | | 3,95,09,279 | | 3,95,09,279 |
| o) జాతీయపట్టణ జీవనోపాది పధకము(NULM) | 2,96,42,529 | | 2,96,42,529 | | 2,96,42,529 |
| p) జాతీయ మత్స్య అభివృద్ధి నిధులు (NFDB) | 3,16,809 | | 3,16,809 | | 3,16,809 |

**విజయవాడ నగరపాలక సంస్థ హెచ్.యం.సి.యాక్టు లోని సెక్షన్ 193 ననుసరించి ది.14-11-2016 నుండి ది.19-11-2016 వ తేదితో ముగియు వారాంతపు జమా ఖర్చు వివరములు**

| వివరములు | 14-11-2016 నాటి ప్రారంభ నిల్వ | ఆదాయం | మొత్తం | ఖర్చులు | 19-11-2016 నాటికి అంత్యనిల్వలు |
|---|---|---|---|---|---|
| | (రూ.) | (రూ.) | (రూ.) | (రూ.) | (రూ.) |
| q) వృద్ధాప్య ఫింఛనులు | 24,37,195 | | 24,37,195 | | 24,37,195 |
| r) సోలార్ పవర్ ప్యాక్ | 31,313 | | 31,313 | | 31,313 |
| s) ఉడా కాలనీ పనులు | 12,27,000 | | 12,27,000 | | 12,27,000 |
| t) ఇరిగేషన్ ప్రాజెక్టు | 10,86,45,800 | | 10,86,45,800 | | 10,86,45,800 |
| u) సి.ఆర్.డి.ఎ. ఫండ్స్ | 1,65,91,753 | | 1,65,91,753 | | 1,65,91,753 |
| v) కనకదుర్గా ప్లైవోవర్ నిర్మాణములో నష్టపోయిన వారికి నష్టపరిహారము | 86,26,795 | | 86,26,795 | | 86,26,795 |
| w) కనకదుర్గా ప్లైవోవర్ నిర్మాణమునకు సంబంధించిన వాటర్ వర్క్సు మరియు జంక్షన్‌ల అభివృద్ధి నిమిత్తము | 22,16,93,675 | | 22,16,93,675 | | 22,16,93,675 |
| x) యం.పి.కేశినేని నాని ఫండ్స్ | 2,26,933 | | 2,26,933 | | 2,26,933 |
| y) హడ్కో సి. యస్.ఆర్. ఫండ్ | 28,54,878 | | 28,54,878 | | 28,54,878 |
| z) బి.పి.యస్.అక్కౌంట్ | 6,47,31,000 | | 6,47,31,000 | | 6,47,31,000 |
| i) యన్.యు.హెచ్.యం. | 13,05,582 | | 13,05,582 | | 13,05,582 |
| ii) స్వఛ్చాంధ్ర ఫండ్స్ | 81,16,000 | | 81,16,000 | | 81,16,000 |
| iii) కృష్ణా పుష్కరం- 2016 నిధులు | 90,83,659 | 89,00,000 | 1,79,83,659 | 54,75,321 | 1,25,08,338 |

| <u>ది.14-11-2016 నుండి ది.19-11-2016 వరకు జమా ఖర్చుల వివరముల పట్టిక</u> | |
|---|---|
| <u>జమలు</u> | మొత్తం |
| పన్నులు | 3,35,46,752 |
| ఇతర పన్నులు | 1,37,36,134 |
| అడ్వాన్సు టాక్స్ | 6,129 |
| **మొత్తం రూ.** | **4,72,89,015** |
| <u>ఖర్చులు</u> | |
| డేటా ఎంట్రీ ఆపరేటర్ల వేతనములు | 3,05,339 |
| సప్లిమెంటరీ జీతములు | 4,29,672 |
| అసిస్టెంట్ కమీషనరు (ప్రాజెక్ట్సు) 'సీ' బిల్లులు | 12,55,380 |
| వాయిస్ సెక్షన్ 'సీ' బిల్లులు | 51,709 |
| సర్వీసు టాక్స్ చెల్లింపులు | 11,42,315 |
| డ్వాక్వా మరియు సి.యం.ఇ.వై. వర్కర్ల వేతనములు చెల్లింపులు | 2,49,56,721 |
| కాంట్రాక్టు లేబరుకు చెల్లింపులు | 7,53,900 |
| ఎ.పి.ఎస్.పి.డి సి.యల్. వారికి చెల్లింపులు | 1,83,077 |
| వాహనముల అద్దె చెల్లింపులు | 14,19,712 |
| కాంట్రాక్టు వేతనములు | 48,060 |
| టెలిఫోను బిల్లులు | 70,732 |
| **మొత్తము రూ.** | **3,06,16,617** |

విజయవాడ నగరపాలక సంస్థ హెచ్.యం.సి.యాక్టు లోని సెక్షన్ 193 ననుసరించి ది 21-11-2016 నుండి 26-11-2016 వ తేదితో ముగియు వారాంతపు జమా ఖర్చు వివరములు

| వివరములు | ది.21-11-16 నాటి ప్రారంభ నిల్వ | ఆదాయం | మొత్తం | ఖర్చులు | ది.26-11-2016 నాటికి అంత్యనిల్వలు |
|---|---|---|---|---|---|
| | (రూ.) | (రూ.) | (రూ.) | (రూ.) | (రూ.) |
| **1) జనరల్ ఫండ్స్** | | | | | |
| a) జనరల్ ఫండ్స్ - | 7,83,09,312 | 8,80,25,756 | 16,63,35,068 | 8,01,02,072 | 8,62,32,996 |
| b) పి.యఫ్ అక్కౌంటు | 9,58,22,961 | | 9,58,22,961 | | 9,58,22,961 |
| c) ఎస్క్రో అక్కౌంటు - యుబిఐ | 10,806 | | 10,806 | | 10,806 |
| d) ఎస్క్రో అక్కౌంటు - హుడ్కో | 3,63,47,733 | | 3,63,47,733 | | 3,63,47,733 |
| 2) 13వ ఆర్థిక సంఘము | 15,01,61,111 | | 15,01,61,111 | 27,81,393 | 14,73,79,718 |
| 3) 14వ ఆర్థిక సంఘము | 20,75,16,437 | | 20,75,16,437 | | 20,75,16,437 |
| **4) ఇతరఫండ్సు** | | | | | |
| a) జక్కంపూడి లే అవుట్ | 87,021 | | 87,021 | | 87,021 |
| b) జె.యన్.యన్.యు.ఆర్.యం. | 14,77,41,698 | | 14,77,41,698 | | 14,77,41,698 |
| c) ఎడ్యుకేషన్ ఫండ్స్ | 3,16,68,077 | | 3,16,68,077 | | 3,16,68,077 |
| d) ఐ ఎల్ సి యస్ ఫండ్స్ | 8,50,945 | | 8,50,945 | | 8,50,945 |
| e) యం.పి.గ్రాంట్ ఫండ్స్ | 28,94,007 | | 28,94,007 | | 28,94,007 |
| f) ఎస్.జె.ఎస్.ఆర్.వై. ఫండ్స్ | 2,63,02,313 | | 2,63,02,313 | | 2,63,02,313 |
| g) పావలా వడ్డీ | 1,04,02,425 | | 1,04,02,425 | | 1,04,02,425 |
| h) బాలికా సమృద్ధియోజనా | 67,750 | | 67,750 | | 67,750 |
| i) రాజీవ్ పల్లెబాట | 15,79,405 | | 15,79,405 | | 15,79,405 |
| j) రే | 1,88,20,565 | | 1,88,20,565 | | 1,88,20,565 |
| k) ఎసిడిపి/ఎస్.డి.ఎఫ్ | 79,64,793 | 1,34,000 | 80,98,793 | 78,909 | 80,19,884 |
| l) రోడ్డు గ్రాంట్ | 7,44,95,700 | | 7,44,95,700 | | 7,44,95,700 |
| m) స్టేట్ ఫైనాన్స్ కమీషన్ ఫండ్స్ | 36,79,543 | | 36,79,543 | | 36,79,543 |
| n) లబ్దిదారుల వాటా (జెఎన్ఎన్యుఆర్యం) | 3,95,09,279 | | 3,95,09,279 | | 3,95,09,279 |
| o) జాతీయపట్టణ జీవనోపాది పథకము(NULM) | 2,96,42,529 | | 2,96,42,529 | 83,76,000 | 2,12,66,529 |
| p) జాతీయ మత్స్య అభివృద్ధి నిధులు (NFDB) | 3,16,809 | | 3,16,809 | | 3,16,809 |

| విజయవాడ నగరపాలక సంస్థ వాచ్.యం.సి.యాక్టు లోని సెక్షన్ 193 ననుసరించి  ది 21-11-2016 నుండి 26-11-2016 వ తేదితో ముగియు వారాంతపు జమా ఖర్చు వివరములు | | | | | |
|---|---|---|---|---|---|
| వివరములు | ది.21-11-2016 నాటి ప్రారంభ నిల్వ | ఆదాయం | మొత్తం | ఖర్చులు | ది.26-11-2016 నాటికి అంత్యనిల్వలు |
| | (రూ.) | (రూ.) | (రూ.) | (రూ.) | (రూ.) |
| q) వృద్ధాప్య ఫింఛనులు | 24,37,195 | 7,83,000 | 32,20,195 | 9,50,000 | 22,70,195 |
| r) సోలార్ పవర్ ప్యా క్ | 31,313 | | 31,313 | | 31,313 |
| s) ఉడా కాలనీ పనులు | 12,27,000 | | 12,27,000 | | 12,27,000 |
| t) ఇరిగేషన్ ప్రాజెక్టు | 10,86,45,800 | | 10,86,45,800 | 18,35,539 | 10,68,10,261 |
| u) సి.ఆర్.డి.ఎ. ఫండ్స్ | 1,65,91,753 | 7,50,000 | 1,73,41,753 | 64,53,136 | 1,08,88,617 |
| v) కనకదుర్గా ఫ్లైవోవర్ నిర్మాణములో నష్టపోయిన వారికి నష్టపరిహారము | 86,26,795 | | 86,26,795 | | 86,26,795 |
| w) కనకదుర్గా ఫ్లైవోవర్ నిర్మాణమునకు సంబంధించిన వాటర్ వర్క్సు మరియు జంక్షన్‌ల అభివృద్ధి నిమిత్తము | 22,16,93,675 | | 22,16,93,675 | | 22,16,93,675 |
| x) యం.పి.కేశినేని నాని ఫండ్స్ | 2,26,933 | | 2,26,933 | | 2,26,933 |
| y) హడ్కో సి. యస్.ఆర్. ఫండ్ | 28,54,878 | | 28,54,878 | | 28,54,878 |
| z) బి.పి.యస్.అక్కౌంట్ | 6,47,31,000 | | 6,47,31,000 | | 6,47,31,000 |
| i) యన్.యు.హెచ్.యం. | 13,05,582 | | 13,05,582 | | 13,05,582 |
| ii) స్వఛ్చాంధ్ర ఫండ్స్ | 81,16,000 | | 81,16,000 | 81,06,000 | 10,000 |
| iii) కృష్ణా పుష్కరం- 2016 నిధులు | 1,25,08,338 | | 1,25,08,338 | 35,74,738 | 89,33,600 |

| ది.21-11-2016 నుండి ది.26-11-2016 వరకు జమా ఖర్చుల వివరముల పట్టిక | |
|---|---|
| జమలు | మొత్తం |
| పన్నులు | 8,19,45,286 |
| ఇతర పన్నులు | 60,80,470 |
| మొత్తం రూ. | **8,80,25,756** |
| ఖర్చులు | |
| సప్లిమెంటరీ జీతముల చెల్లింపులు | 15,86,975 |
| కమీషనరు గారి జీతము | 94,410 |
| పి.యఫ్. సబ్‌స్క్రిప్షన్ చెల్లింపులు | 30,00,000 |
| ఇంజనీరింగ్ సెక్షన్ 'సీ' బిల్లులు | 11,996 |
| కాంట్రాక్టర్లకు చెల్లింపులు | 48,58,780 |
| హెచ్ టి.సి.సి బిల్లుల చెల్లింపులు | 1,48,56,197 |
| అక్కౌంట్సు సెక్షన్ 'సీ' బిల్లులు | 10,000 |
| కాంట్రాక్టు లేబరుకు చెల్లింపులు | 4,22,560 |
| వెహికల్ డిపో 'సీ' బిల్లులు | 4,59,115 |
| హెచ్.యస్.డి.ఆయిల్ కొనుగోలు | 25,57,514 |
| హార్టికల్చర్ సెక్షన్ 'సీ' బిల్లులు (వాటర్ ట్యాంకర్లు) | 22,03,225 |
| సెక్రటరి సెల్ 'సెక్షన్ సీ' బిల్లులు | 4,662 |
| టెలిఫోను బిల్లులు | 7,475 |
| హడ్కో లోన్ యిన్‌స్టాల్‌మెంట్ చెల్లింపులు | 5,00,29,163 |
| మొత్తం రూ. | **8,01,02,072** |

సం./- యం.వి. ప్రసాద్,
ఎగ్జామినర్ ఆఫ్ అక్కౌంట్స్,
నగరపాలక సంస్థ, విజయవాడ.

// నకలు //

సెక్రటరీ i/c.,
నగరపాలక సంస్థ, విజయవాడ.